సంక్షేమం, అభివృద్ధి దిశగా పరిపాలన

ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు

నరసాపురం రూరల్: సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా పరిపాలన అందిస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్‌విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు. కొప్పర్రు గ్రామం పంట కాలువ వద్ద కొప్పర్రు శేరేపాలెం నుంచి మల్లవరంలంక వరకూ, కొప్పర్రు, మంగళగొట్టిపాలెం వయా రుస్తుంబాద వరకూ రూ.2.70 కోట్లతో నిర్మించే బీటి రోడ్డు పనులకు శనివారం ప్రభుత్వ చీఫ్‌విప్ ప్రసాదరాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిధులు మంజూరైన వెంటనే టెండర్లు పిలిచి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఈ సంవత్సరం నరసాపురం నియోజకవర్గంలో రూ.80 కోట్లతో 18 రోడ్ల నిర్మాణానికి నిధులు మంజూరు చేసుకున్నట్లు తెలిపారు. కొప్పర్రు పెదపేట లిఖితపూడి రోడ్డు పూర్తిచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ ఛైర్మన్ తిరుమాని నాగరాజు, జెడ్‌పిటిసి బొక్కా రాధాకృష్ణ(శ్రీను) పాల్గొన్నారు.

జగనన్న ఇంట.. సమస్యల మంట..!

- మోగల్లు కాలనీవాసులను ముంచిన ఆక్వా నీరు
- రోగాల బారిన జనం
- మూడేళ్ల నుంచి నాన్చుతున్న అధికారులు
- జనం రోడ్డెక్కాక మురుగుబోదెకు ప్రతిపాదనలు

నీటిలోంచి నడిచి వెళ్తున్న కాలనీవాసులు

కాలనీలో అస్తవ్యస్తంగా ఉన్న రోడ్డు

ప్రజాశక్తి - పాలకోడేరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీల్లో సమస్యలు తాండవిస్తున్నాయి. కనీస మౌలిక వసతులు కల్పించకపోవడంతో లబ్ధిదారులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. దీంతో పిల్లాపాపలతో సైతం నానావస్థలు పడుతున్నారు. ప్రతి నిరుపేద కుటుంబానికి ఇళ్ల స్థలాల పంపిణీలో భాగంగా వైసిపి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మోగల్లులో 11.21 ఎకరాల భూమిని ప్రభుత్వం కొనుగోలు చేసింది. నాలుగేళ్ల కిందట జగనన్న కాలనీలో సుమారు 495 మందికి ఇళ్ల పట్టాలిచ్చారు. అయితే పూర్తిస్థాయిలో పూడిక చేయకుండానే పేదలకు ఇళ్ల స్థలాలు కేటాయించారు. మోగల్లు, గరగపర్రు, గొల్లలకోడేరు, కుముదవల్లి, పెన్నాడ అగ్రహారం, శృంగవృక్షం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు ఇక్కడ స్థలాలు కేటాయించారు. సుదూర ప్రాంతంలో ఉన్న వారికి ఇక్కడ ఇళ్ల స్థలాలు కేటాయించడంపై లబ్ధిదారుల నుంచి వ్యతిరేకత వచ్చింది. అయినా సొంత గూడు కోసం ఇళ్ల నిర్మాణం ప్రారంభించుకున్నారు. ఇప్పటికే 150 మంది ఇళ్లు నిర్మించుకుని నివశిస్తున్నారు. 197 ఇళ్ల నిర్మాణం ప్రారంభించాల్సి ఉండగా మిగిలినవన్నీ వివిధ దశల్లో ఉన్నాయి. అయితే ప్రభుత్వం అందించే రుణం ఇంటి నిర్మాణానికి ఎటూ సరిపోకపోవడంతో లబ్ధిదారులు లక్షలాది రూపాయలు అప్పు చేసి ఇళ్లు నిర్మించుకున్నారు. అయితే జగనన్న కాలనీని ఆనుకుని భారీస్థాయిలో ఆక్వా చెరువులు ఉన్నాయి. అలాగే పొలాల్లోంచి వచ్చే మురుగు కాలనీని తరచూ ముంచెత్తుతోంది. ఈ కాలనీని ఆనుకుని మురుగు కాలువ ప్రవహిస్తోంది. ఈ డ్రెయిన్ చెత్త, వ్యర్థాలతో పూడిపోవడంతో ఎగువ నుంచి వచ్చే మురుగు నీరంతా కాలనీని చుట్టుముడుతోంది. ఈ మురుగు డ్రెయిన్ ఆక్రమణలకు గురి కావడమూ ఒక కారణంగా కన్పిస్తోంది. సమీప ఆక్వా చెరువుల్లో మురుగు నీరు వదిలినప్పుడు నీరంతా కాలనీకి చేరుతోంది. రోడ్లను ముంచెత్తి నివాసాల చుట్టూ రోజుల తరబడి నీరు నిలిచిపోవడంతో దోమలు, దుర్వాసనతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆక్వా చెరువుల నీటిని వదిలిన ప్రతిసారీ మోకాళ్ల లోతు నీటిలో కాలనీవాసులు అవస్థలు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో వ్యాధుల నీటితో రోగాలను కొని తెచ్చుకుంటున్న పరిస్థితి ఉంది. ఇప్పటికే రోగాల బారిన పడిన చిన్నారులు, వృద్ధులు ఎంతోమంది ఉన్నారు. అయితే మూడేళ్లుగా ఈ సమస్యపై కాలనీవాసులు అధికారులకు, ప్రజాప్రతినిధులకు మొర పెట్టుకుంటున్నప్పటికీ కనీసం పట్టించుకున్న దాఖలాల్లేవు. దీంతో ఆగ్రహించిన జగనన్న కాలనీవాసులు సమస్యలు పరిష్కరించాలంటూ గురువారం భీమవరం-తణుకు రహదారిపై బైఠాయించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో సమస్యలు పరిష్కరిస్తామని అధికారులు హామీ ఇచ్చారు. దీనిలో భాగంగానే మురుగు డ్రెయిన్ తవ్వకానికి రూ.3.60 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించారు. ఇదిలాఉంటే స్థానికంగా తాగునీటి సౌకర్యం లేకపోవడంతో కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బోర్లు ద్వారా ఉప్పునీరు రావడంతో సుదూర ప్రాంతం వెళ్లి నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. ఇంటి నిర్మాణాలకు సైతం నీటిని కొనుగోలు చేసుకోవాల్సి వస్తోందని నిరుపేదలు వాపోతున్నారు. రహదారులు కూడా పూర్తిస్థాయిలో లేకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారు. అయితే సమస్యలు పరిష్కరించకపోతే మరోసారి ఆందోళనకు సిద్ధంగా ఉన్నామని జగనన్న కాలనీవాసులు హెచ్చరిస్తున్నారు.

మనుషులుగా చూడట్లేదు..

బొత్స అచురతల్లి, మోగల్లు

మాది గొల్లలకోడేరు. ఇక్కడ స్థలం ఇవ్వడంతో ఇల్లు నిర్మించుకుని ఉంటున్నాం. అనేక సమస్యలున్నా ఎవరూ పట్టించుకోవట్లేదు. కనీసం మనుషులుగానూ చూడట్లేదు. ఈ ఊరు ఎందుకొచ్చామా అని ఇప్పుడు అన్పిస్తోంది. చేసేదేమీ లేక అలాగే కాలం గడుపుతున్నాం.

తాగునీరు లేదు.. రోడ్లూ లేవు

వి.పెద్దింట్లు, మోగల్లు

తాగునీటి సౌకర్యం లేకపోవడంతో బోరును ఏర్పాటు చేసుకున్నాం. దీని నుంచి ఉప్పు నీరు వస్తోంది. ఎక్కడికో వెళ్లి తాగునీటిని కొని తెచ్చుకోవాల్సిన దుస్థితి ఉంది. కనీసం రోడ్ల సౌకర్యం కూడా పూర్తిస్థాయిలో లేదు. చిన్నపాటి వర్షానికి నీరు చేరడంతో రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయి.

మూడేళ్ల నుంచి సమస్య ఉన్నా పట్టించుకోలేదు

కట్టా నాగమణి, మోగల్లు

కాలనీకి చేర్చి ఆక్వా చెరువులు ఉన్నాయి. ఈ చెరువుల నీటిని వదిలిన ప్రతిసారీ కాలనీలో మోకాళ్ల లోతు నీళ్లొస్తున్నాయి. స్థానికంగా ఉన్న మురుగుబోదె పూడుకుపోవడంతో సమస్య తరచూ వస్తోంది. మూడేళ్ల నుంచి సమస్య ఉన్నా ఎవరూ పట్టించుకోలేదు. దిక్కుతోచని స్థితిలో ఇక్కడే నివశిస్తున్నాం.

అప్పు చేసి ఇల్లు కట్టుకున్నాం

జుత్తిగ వెంకటరమణ, మోగల్లు

కాలనీలో స్థలం వచ్చిందని ఎంతో ఆనందం వేసింది. ప్రభుత్వం ఇచ్చే అరకొర రుణం సరిపోకపోవడంతో లక్షలు అప్పు చేసి ఇల్లు కట్టుకున్నాం. ఇంటి చుట్టూ నిత్యం మురుగునీరు నిలిచి ఉండటంతో నరకయాతన పడుతున్నాం. మురుగునీటిలో నుంచి రాకపోకలు సాగించడంతో దురదలు, దద్దుర్లు వస్తున్నాయి. దుర్వాసన భరించలేకపోతున్నాం.

ఎందుకొచ్చాం అన్పిస్తోంది

గుబ్బల సత్యవతి, మోగల్లు

రెండేళ్ల కిందట ఇక్కడ ఇల్లు నిర్మించుకుని గొల్లలకోడేరు నుంచి వచ్చేశాం. అప్పటి నుంచి ఇంటి చుట్టూ, వీధుల్లో మురుగు సమస్యతో ఇబ్బంది పడుతున్నాం. ఎన్నోసార్లు ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోలేదు. కనీస సౌకర్యాలు లేకపోవడంతో అసలు ఎందుకొచ్చాం అన్పిస్తోంది.

రూ.3.60 లక్షలతో ప్రతిపాదనలు

దుర్గారావు, ఇరిగేషన్ ఎఇ, పాలకోడేరు

మోగల్లు జగనన్న కాలనీలో ఏర్పడిన సమస్య జిల్లా కలెక్టర్ దృష్టిలో ఉంది. కాలనీలో ఉన్న మురుగు డ్రెయిన్ పూడికతీత నిమిత్తం రూ.3.60 లక్షలతో ప్రతిపాదనలు సిద్ధం చేసి జిల్లా ఉన్నతాధికారులకు పంపించాం. త్వరలో డ్రెయిన్ తవ్వకం చేసి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.



న్యాయ స్థానాల సముదాయాన్ని ప్రారంభిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్

నిబద్ధతతో పనిచేస్తే మంచి ఫలితాలు

రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కృష్ణమోహన్

ప్రజాశక్తి - భీమవరం

నిబద్ధతతో పని చేసినప్పుడే మంచి ఫలితాలు సాధించగలమని రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి, జిల్లా అడ్మినిస్ట్రేటివ్ జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్ అన్నారు. పట్టణంలోని శ్రీరామపురం బిఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక జిల్లా న్యాయస్థానాల సముదాయాలను హైకోర్టు న్యాయమూర్తులు జస్టిస్ కృష్ణమోహన్, జస్టిస్ ఎవి.శేషసాయి సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణమోహన్ మాట్లాడుతూ భీమవరం వాసుల ఆప్యాయత మరువలేనిదన్నారు. తాత్కాలిక కోర్టు సముదాయం చాలా బాగా తయారైందని, శాశ్వత భవనాలు మరింత అందంగా ఉంటాయనడంలో సందేహం లేదన్నారు. త్వరలో నూతనంగా నిర్మించబోయే న్యాయస్థానం సముదాయానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. హైకోర్టు న్యాయమూర్తి వెంకట శేష సాయి మాట్లాడుతూ న్యాయవాద వృత్తిలో తపన, కష్టపడి పనిచేసే తత్వం, నిబద్ధత ఉన్నప్పుడే రాణించగలమన్నారు. భీమవరం వాసిగా మీ అందరి అభిమానానికి పాత్రుడనయ్యాని తెలిపారు. ప్రాథమిక దశలో పనిచేస్తున్న జ్యుడీషియల్ ఆఫీసర్లు నరసాపురంలో పనిచేస్తే సివిల్ వర్క్ బాగా వస్తుందని సూచించారు. ఉభయ పశ్చిమగోదావరి జిల్లాల ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ జడ్జి సి.పురుషోత్తం కుమార్ మాట్లాడుతూ భీమవరం న్యాయస్థానాల సముదాయాన్ని తాత్కాలికంగా బిఎస్ఎన్ఎల్ ప్రాంగణానికి తరలించే క్రమంలో హైకోర్టు న్యాయమూర్తులు అందించిన సహకారం మరువలేనిదన్నారు. అనంతరం కోర్టు సముదాయం ఏర్పాటుకు కాంట్రాక్టర్, ఆర్అండ్‌బి అధికారులు, కోర్టు సిబ్బందిని సత్కరించారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భీమవరం మండల న్యాయ సేవా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో భీమవరం మూడో అడిషనల్ డిస్టిక్ జడ్జి పి.శ్రీసత్యదేవి, సీనియర్ సివిల్ జడ్జి బి.అప్పలస్వామి, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి పి.పవన్‌కుమార్, ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి జి.సురేష్ బాబు పాల్గొన్నారు.

భీమవరం కోర్టులకు వందేళ్ల చరిత్ర

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వెంకటరమణ రావు

భీమవరం కోర్టులకు వందేళ్ల చరిత్ర ఉందని భీమవరం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మొగళ్ల వెంకట రమణారావు అన్నారు. కోర్టు సముదాయాల ప్రారంభోత్సవంలో ఆయన మాట్లాడారు. గూడూరి రంగారావు, నూకల రామానుజరావు, తాడిమళ్ల జగన్నాథరావు వంటి లబ్ధప్రతిష్టులు ఎందరో ఇక్కడ న్యాయవాద వృత్తి చేపట్టి ఈ ప్రాంతానికి ఎనలేని కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చారన్నారు. భీమవరం డిఎన్ఆర్ కళాశాలలో లా కాలేజీ కూడా ఉండడంతో ఏటా కొంత మంది లాయర్లు తయారవుతున్నారని తెలిపారు.

జాతీయ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో

వెస్ట్ బెర్రీ విద్యార్థులకు 16 స్వర్ణ పతకాలు

స్వర్ణ పతకాలు సాధించిన విద్యార్థులు

ప్రజాశక్తి - భీమవరం రూరల్

ఈ నెల 17 నుంచి 20వ తేదీ వరకూ మహారాష్ట్రలోని నాసిక్ జిల్లాలో మలేగోయన్‌లో జరిగిన సిబిఎస్‌సి అంతర్జాతీయ రోప్ స్కిప్పింగ్ పోటీల్లో తమ స్కూల్‌కు చెందిన 16 మంది విద్యార్థులు స్వర్ణ పతకాలు సాధించారని వెస్ట్ బెర్రీ స్కూల్ ప్రిన్సిపల్ సారా స్మిత, నడింపల్లి మహేష్ కుమార్ తెలిపారు. శనివారం స్కూల్లో విజేతలను అభినందించి మాట్లాడారు. అంతర్జాతీయ స్థాయిలో 127 పాఠశాల నుంచి సుమారు 800 మంది విద్యార్థులు పోటీల్లో పాల్గొన్నారన్నారు. ఎన్నడూ లేని విధంగా తమ విద్యార్థులు 16 మంది స్వర్ణ పతకాలు సాధించడం ఆనందంగా ఉందన్నారు. వీరిలో 8వ తరగతికి చెందిన పి.శ్రీవైష్ణవి 3 స్వర్ణ పతకాలు, 7వ తరగతికి చెందిన ఎస్.హేమహరి శుభాష్ 3, 11వ తరగతికి చెందిన ఎం.పుష్పితావల్లి 2 పతకాలు, 5వ తరగతికి చెందిన డి.నందన్ కుమార్ వర్మ 2, ఏడో తరగతికి చెందిన డి.ఆద్యా ఒక స్వర్ణ పతకం సాధించినట్లు తెలిపారు. అలాగే 4వ తరగతికి చెందిన ఎస్.భార్గవిసిరి మహాలక్ష్మి 1, 8వ తరగతికి చెందిన ఎ.శ్రేష్ఠవర్మ 1, ఏడో తరగతికి చెందిన డి.భవ్యశ్రీ 1, ఐదో తరగతికి చెందిన బి.సూర్యనయన్ 1, ఐదో తరగతికి చెందిన డి.రేవంత్ వర్మ 1 స్వర్ణ పతకం సాధించినట్లు తెలిపారు.

మహాధర్నాలో కార్మికులు పాల్గొనాలి

ప్రజాశక్తి - తణుకు రూరల్

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఈ నెల 27, 28 తేదీల్లో విజయవాడలో జరిగే మహాధర్నాలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సిఐటియు జిల్లా కార్యదర్శి పివి.ప్రతాప్ పిలుపునిచ్చారు. శనివారం స్థానిక ప్రభుత్వ హాస్పిటల్ వద్ద మహాధర్నా కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ దేశ వ్యాప్త కార్మిక, ఉద్యోగ, రైతు సంఘాల పిలుపు మేరకు ఈ నెల 27, 28న మహాధర్నా జరుగుతుందన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక కార్మిక, రైతు, ఉద్యోగ వ్యతిరేకంగా వ్యవహరిస్తోందన్నారు. రాష్ట్రంలో వైసిపి కూడా ఇచ్చిన వాగ్దానాలు అమలు చేయడం లేదని పేర్కొన్నారు. సిపిఎస్ రద్దు చేస్తామని జిపిఎస్ తీసుకొచ్చి ఉద్యోగులను మోసం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్షులు ఎన్.ఆదినారాయణ బాబు, ఎ.కృష్ణబాబు, మందులయ్య, శ్రీను, లక్ష్మి, మంగ, గార రంగారావు పాల్గొన్నారు.

పోడూరు : ఉద్యోగ, కార్మిక ప్రజాసమస్యలు పరిష్కరించాలని సిపిఎం మండల కార్యదర్శి పిల్లి.ప్రసాద్ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సిపిఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కార్మికులకు శనివారం కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భాంగా ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 27, 28న విజయవాడలో జరిగే ధర్నాలో ఉద్యోగ, కార్మికులు, ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బొంతు శ్రీను బి.వెంకట్రావు పాల్గొన్నారు.

గరగపర్రు బస్టాండ్‌లో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

కలెక్టర్‌కు జిల్లా ఎస్‌సి, ఎస్‌టి, విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యుల వినతి

మాట్లాడుతున్న జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు మంగరాజు

ప్రజాశక్తి - భీమవరం

గరగపర్రు దళితుల ఆత్మగౌరవం నిలబడేలా అంబేద్కర్ విగ్రహాన్ని బస్టాండ్‌పై ఏర్పాటు చేయాలని జిల్లా ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు డిమాండ్ చేశారు. గ్రామంలో అంబేద్కర్ డిజిటల్ లైబ్రరీని ఏర్పాటు చేయడంతో పాటు నిరుపేద దళిత కుటుంబాలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, అలాగే 110 మందికి పరిహారం చెల్లించాలని కోరారు. గరగపర్రు సమస్యలపై కలెక్టర్ పి.ప్రశాంతికి ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు వినతిపత్రం అందజేశారు. స్థానికులు లూథరన్ చర్చి ఎదురుగా ఉన్న ఎస్‌సి, ఎస్‌టి విజిలెన్స్ మోనిటరింగ్ కమిటీ కార్యాలయంలో సభ్యులు చీకటిమిల్లి మంగరాజు, పొన్నమండ బాలకృష్ణ, చవ్వాకుల భరత్ వివరాలను శనివారం విలేకరులకు తెలిపారు. గరగపర్రులో ఎవరికి కనిపించకుండా అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయడం సమంజసం కాదన్నారు. తమ మనోభావాలు దెబ్బతినే విధంగా విగ్రహం ఏర్పాటు చేశారని ఇది సరైంది కాదన్నారు. గ్రామంలో అన్ని సామాజిక వర్గాలతో సభ నిర్వహించాలన్నారు. జిల్లాలో వసతి గృహాలు శిథిలావస్థలో ఉన్నాయని, వీటికి మరమ్మతులు చేపట్టాలని అన్నారు. ఎస్‌సి, ఎస్‌టి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్లు..!

జిల్లాలో రోడ్ల సమస్యలపై ప్రజాప్రతినిధులు, అధికారుల తీరు చేతులు కాలాక ఆకులు పట్టుకున్న చందంగా తయారైందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. రోడ్ల మరమ్మతులు, అగ్నిమాపక కేంద్రాల ఏర్పాటులో ప్రజల ప్రాణాలు కోల్పోతేగాని ఈ పాలకులకు పట్టదా అని అంతా నిలదీస్తున్నారు.

ఏలూరు, పశ్చిమగోదావరి జిల్లాల్లో ప్రధాన రోడ్లు సైతం అధ్వానంగా మారాయి. ఫలితంగా ఆయా రోడ్లపై రాకపోకలు సాగిస్తున్న వాహనదారులు ప్రమాదాలకు గురై ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు కోకొల్లలు. రోడ్ల సమస్యపై ప్రతిపక్షాలు, ప్రధానంగా సిపిఎం, ప్రజాసంఘాలు వివిధ రూపాల్లో ఆందోళనలు సాగిస్తున్నాయి. ఆయా సందర్భాల్లో టెండర్లు పిలిచామని, త్వరలోనే పనులు ప్రారంభమవుతాయని అధికారులు చెప్పడం మినహా క్షేత్రస్థాయిలో పొక్లెయిన్‌తో గుంతలు సరిచేసే పని మినహా వేరే మరమ్మతుల పనులు సైతం కూడా కానరావడం లేదు. దీంతో రోడ్ల పరిస్థితి మరింత దారుణంగా తయారై రాకపోకలు సాగించలేని దుస్థితి ఏర్పడుతోంది. ఇటీవల రోడ్ల పనులు, ఇతర అభివృద్ధి పనులపై సమీక్షించిన ఏలూరు జిల్లా కలెక్టర్ టెండర్లు ఖరారై వర్క్ ఆర్డర్ పొంది పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టాలని ఆదేశించారు. టెండర్లు ఖరారై పనులు ప్రారంభించని కాంట్రాక్టర్లను బ్లాక్‌లిస్టులో పెట్టడాన్ని ఎవరూ కాదనరు. అయితే ఆయా కాంట్రాక్టర్లు ఎందుకు పనులు ప్రారంభించడం లేదనే అంశంపై దృష్టి సారిస్తే బాగుంటుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది. ఎందుకంటే ఏలూరు జిల్లాలోనే ఆర్అండ్‌బి రోడ్లకు సంబంధించి పనులు పూర్తి చేసిన కాంట్రాక్టర్లకు సుమారు రూ.50 కోట్లకుపైగా బకాయిలు ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్నట్లు తెలుస్తోంది. మరీ అంత బకాయిలు పెట్టుకుని కాంట్రాక్టర్లు పనులు చేయాల్సిందే అంటూ మెడపై కత్తి పెడితే ఇక టెండర్లు సైతం వేయడానికి ముందుకురాని పరిస్థితి ఏర్పడుతోంది. దీన్ని దృష్టిలో పెట్టుకునైనా అటు ప్రభుత్వం నుంచి బకాయిలు విడుదలయ్యేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లాలోని మంత్రులు, అధికారులపై ఎంతైనా ఉంది. అదే సమయంలో కాంట్రాక్టర్లకు ఎంతోకొంత అడ్వాన్స్ ఇస్తే కచ్చితంగా రోడ్ల పనులు ప్రారంభమైతే ప్రజలకు ఒకమేర ఊరట లభించే అవకాశం ఉంది. ఏవో సంస్థలు సిఫార్సు చేసిన రోడ్లకే పరిమితం కాకుండా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్న ప్రధాన రోడ్లన్నంటికీ తక్షణం మరమ్మతు చేయించాలని అంతా కోరుతున్నారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో అధికారపార్టీకి రోడ్ల దెబ్బ కచ్చితంగా తగులుతోందని పరిశీలకులు హెచ్చరిస్తున్నారు.

ఇటీవల ఆచంట మండలం వల్లూరుతోటలో గ్యాస్ సిలిండర్ పేలి వృద్ధ దంపతులు దుర్మరణం పాలయ్యారు. మరో ముగ్గురు గాయాల పాలయ్యారు. ఈ సందర్భంగా ఉవ్వెత్తున ఎగసిన మంటలను ఆర్పడానికి గ్రామస్తులు అష్టకష్టాలు పడ్డారు. ఆచంట నియోజకవర్గ కేంద్రం కాక ముందు నుంచి అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయాలనే డిమాండ్ ఉంది. గతంలో ఇక్కడ మంత్రిగా పని చేసిన పితాని సత్యనారాయణ సైతం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ప్రస్తుత ఎంఎల్ఎ, మాజీ మంత్రి చెరుకువాడ రంగనాధరాజు సైతం అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. దీనిపై గత కొన్నేళ్లుగా సిపిఎం వివిధ రూపాల్లో ఆందోళనలు సైతం నిర్వహించింది. అయితే ఎట్టకేలకు వల్లూరు తోట ఘటన, ఇద్దరు ప్రాణాలు కోల్పోయాక అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు పత్రాలను ఎంఎల్ఎ జిల్లా అగ్నిమాపక అధికారికి అందజేశారు. ఇంతవరకూ సంతోషమే. ఎట్టకేలకు ఆచంటలో అగ్నిమాపక కేంద్రం ఏర్పాటు చేయడాన్ని అంతా స్వాగతిస్తున్నారు. అదేదో ఎన్నికల ముందు హడావుడీ ప్రచార కార్యక్రమంలా కాకుండా వీలైనంత త్వరగా కేంద్రం ఏర్పాటు చేయాలని ఈ నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు. అదే సమయంలో వేరే కేంద్రం నుంచి ఇక్కడకు అగ్నిమాపక వాహనం కేటాయించడం కాకుండా కొత్త వాహనాన్ని ఏర్పాటు చేసి సరిపడా సిబ్బందిని కేటాయించాలని ప్రజలు కోరుతున్నారు. లేనిపక్షంలో గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో ప్రధానమైన రోడ్ల అభివృద్ధి, అగ్నిమాపక కేంద్రం తదితర అంశాలు అధికార పార్టీ వైసిపికి కచ్చితంగా ఉరితాళ్లుగా మారుతాయని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. మరి ఇప్పటికైనా ప్రభుత్వ పెద్దలు ఈ సమస్యపై దృష్టి సారించి క్షేత్రస్థాయిలో కార్యాచరణకు పూనుకుంటారో.. లేక ఎన్నికల షెడ్యూల్ వచ్చే ముందు హడావుడిగా శంకుస్థాపనలు చేసి మరోసారి ప్రజలను మభ్య పెట్టేందుకు యత్నిస్తారో వేచిచూడాలి.

- వివిఎస్ఎస్‌వి.ప్రసాద్

లబ్ధిదారులకు భూ పంపిణీ అభినందనీయం : జెసి

ప్రజాశక్తి - ఆచంట

ఆరు నెలల నుంచి జిల్లా యంత్రాంగం కసరత్తు చేసి విజయవంతంగా నేడు లబ్ధిదారులకు భూపట్టాలు పంపిణీ చేయడం అభినందనీయమని జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి అన్నారు. శనివారం ఆచంట రామేశ్వరస్వామి సత్రంలో సర్పంచి కోట సరోజినీ వెంకటేశ్వరరావు అధ్యక్షతన నియోజవర్గస్థాయిలో లంక భూములు, ఫ్రీహోల్డ్ భూముల పట్టాలను ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజుతో కలిసి జెసి రామ్ సుందర్ రెడ్డి, నరసాపురం ఆర్‌డిఒ అచ్యుత్ అంబరీష్ చేతుల మీదగా లంక గ్రామ ప్రజలకు భూ పట్టాలు అందజేశారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడుతూ మండలంలోని కోడేరు, పెదమల్లం, భీమలాపురం, కరుగోరుమిల్లి, అయోధ్య లంక గ్రామాలకు సంబంధించి 719 మంది లబ్ధదారులకు సుమారు 495 ఎకరాలు, పెనుగొండ మండలం సిద్ధాంతంలో 194 మందికి సుమారు 150 ఎకరాలు, పోడూరు మండలంలో 9 మందికి 3.64 ఎకరాలు ఫ్రీ హోల్డ్ పట్టాలను జిల్లాలో అందజేమన్నారు. ఈ డాక్యుమెంట్లు బ్యాంకు లోన్లకు ఉపయోగపడతాయన్నారు. ఎంఎల్ఎ చెరుకువాడ శ్రీరంగనాథరాజు మాట్లాడుతూ నిరుపేదలకు భూ హక్కు పత్రాలు అందించడం చరిత్రాత్మకమన్నారు. ఇప్పటివరకూ రైతులు చాలా ఇబ్బందులు పడేవారని, సుమారు 52 సంవత్సరాల నుంచి లబ్ధిదారులు పట్టాల కోసం ప్రయత్నిస్తున్నారని తెలిపారు. వారిని దృష్టిలో ఉంచుకుని రైతులకు శాశ్వత భూ హక్కు పట్టాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో తహాశీల్దార్లు ఎస్‌వి.సుబ్రహ్మణ్యం, జి.గురుమూర్తిరెడ్డి, ఆర్‌వి కృష్ణారావు పాల్గొన్నారు.

కులగణనకు చట్టబద్ధత కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి బలరాం విజ్ఞప్తి

ప్రజాశక్తి - భీమవరం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణనను స్వాగతిస్తున్నామని, దానికి చట్టబద్ధత కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం డిమాండ్ చేశారు. ఈ మేరకు సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కార్యదర్శి బలరాం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ కులగణన దేశ వ్యాప్తంగా జరిగి సుమారు 92 ఏళ్లు అవుతుందని పేర్కొన్నారు. సుమారు ఈ శతాబ్ది కాలంలో దేశంలో, రాష్ట్రంలో, ప్రజల్లో అనేక మార్పులు వచ్చాయని తెలిపారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టబోతున్న ఈ కులగణనకు జిల్లాలోని ఎస్‌సి, ఎస్‌టి, బిసి సంఘాలతో పాటు అన్ని రాజకీయ పార్టీలతో సమావేశం ఏర్పాటు చేయాలని, అందులో వచ్చే సలహాలు, సూచనలు స్వీకరించాలని విజ్ఞప్తి చేశారు. మండల స్థాయిలో జరిగే సమావేశాలకు కూడా రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని కోరారు. కులగణన బడుగు, బలహీన వర్గాలకు, ప్రజలందరికీ ఉపయోగమని ఇందులో రాజకీయం చేయాల్సిన అవసరం లేదని కాబట్టి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన తక్షణం సమావేశం ఏర్పాటు చేసి అన్ని రాజకీయ పార్టీలను ఆహ్వానించాలని కోరారు. వాలంటీర్ల చేత సర్వే చేయించడం సరికాదని తెలిపారు. సచివాలయ సిబ్బందితో పాటు మండల స్థాయిలో ఒక అధికారి కూడా సర్వేలో ఉండేట్లు అధికారులు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఆర్థిక వెనుకబాటుకు గురైన బిసిలకు న్యాయం జరగాలంటే కులగణన జరిగి తీరాల్సిందేనని తెలిపారు. సర్వే చేసే అధికారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలోని దళితులు, దళిత క్రైస్తవులు కూడా వారిని ఎస్‌సి, ఎస్‌టిలుగానే నమోదు చేయించుకోవాలని విజ్ఞప్తిచేశారు. కులానికి, మతానికి సంబంధం లేదని రాజ్యాంగం, దేశంలో ఉన్న ధర్మాసనాలు, సుప్రీంకోర్టు కూడా తెలిపిందని గుర్తుచేశారు. జిల్లా కలెక్టర్ తక్షణం ఈ అంశాలపై కిందిస్థాయికి ఆదేశాలివ్వాలని తెలిపారు. ఎస్‌సి, ఎస్‌టి, సామాజిక, ఆర్థిక, రాజకీయ స్థితిగతులపై సమగ్ర గణన జరిగితేనే అభివృద్ధి జరుగుతుందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కులగణనను స్వాగతిస్తూ సంపూర్ణ మద్దతు ఇస్తున్నామని తెలిపారు.

వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర ప్రారంభం

ప్రజాశక్తి - భీమవరం రూరల్

కేంద్ర సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించి అర్హులకు అందించడమే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర లక్ష్యమని కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. మండలంలోని అనాకోడేరులో మొట్టమొదటి వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను ఆమె శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సభలో కలెక్టర్ మాట్లాడారు. విద్య, వైద్యం ఉన్నచోట అభివృద్ధి సాధ్యమన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు చిట్ట చివరి ఆవాసం వరకు చేర్చేందుకే వికసిత్ భారత్ సంకల్ప్ యాత్రను కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందన్నారు.

నటనకే భాష్యం చెప్పిన రంగస్థల నటులు చుక్కనశ్రీ

ప్రజాశక్తి - భీమవరం రూరల్

చుక్కనశ్రీ అందరి హృదయాల్లో చిరస్థాయిగానే నిలిచిపోయారని పలువురు వక్తలు అన్నారు. స్థానిక ఛాంబర్ ఆఫ్ కామర్స్ భవనంలో కళాకారుడు, కలియుగ చాణక్య చుక్కన సత్యనారాయణరాజు (చుక్కనశ్రీ) సంస్మరణ సభను శుక్రవారం నిర్వహించారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మాజీ ఎంఎల్‌సి బొమ్మిడి నారాయణరావు, కళారంజని నాటక పరిషత్ అధ్యక్షులు జవ్వాది శ్రీనివాస్, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు రాయప్రోలు శ్రీనివాస్‌మూర్తి ప్రజా నాట్యమండలి జిల్లా కార్యదర్శి మల్లుల సీతారాం ప్రసాద్, చైతన్య భారతి నాటక పరిషత్ సభ్యులు భట్టిప్రోలు శ్రీనివాసరావు మాట్లాడారు.

బలరామరాజు కుటుంబానికి పివిఎల్ పరామర్శ

ప్రజాశక్తి - కాళ్ల

నివాళులర్పిస్తున్న పివిఎల్.నరసింహరాజు

మాజీ సర్పంచి గోకరాజు బలరామరాజు కుటుంబాన్ని డిసిసిబి ఛైర్మన్ పివిఎల్. నరసింహ రాజు శనివారం పరామర్శించారు. జువ్వలపాలెం గ్రామంలో మాజీ సర్పంచి గోకరాజు బలరామరాజు స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు.

మావుళ్లమ్మ సన్నిధిలో హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - భీమవరం రూరల్

పట్టణంలో ఉన్న శ్రీ మావుళ్లమ్మను ఆంధ్రప్రదేశ్ హై కోర్టు న్యాయమూర్తి బి.కృష్ణమోహన్ శనివారం దర్శించుకున్నారు. వీరికి ఆలయ ముఖ్య అర్చకులు బ్రహ్మశ్రీ మద్దిరాల మల్లికార్జునశర్మ పూర్ణకుంభం, పూజలు నిర్వహించారు. ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి యర్రంశెట్టి భద్రాజీ, ఆలయ ధర్మకర్త రామాయణం సత్యనారాయణ శేషవస్త్రంతో సత్కరించారు. ప్రసాదాలు అందించారు.

ఉప్పటేరులో చేపలు పట్టేందుకు లైసెన్స్‌లు

ప్రజాశక్తి - కాళ్ల

ఉప్పుటేరులో చేపలు పట్టేందుకు మత్స్యకారులకు లైసెన్స్ అందించామని భీమవరం మత్స్యశాఖ ఎడిఎ శ్రీనివాసరావు తెలిపారు. పల్లెపాలెంలో చేపల వేటను మత్స్యశాఖ అధికారులు శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మత్స్యశాఖ ఎడిఎ శ్రీనివాసరావు మాట్లాడుతూ మత్స్యకారులు ప్రధాన జీవనాధారం చేపలు పట్టడం ఉప్పుటేరులో వల విసిరి చేపలు పట్టేందుకు ప్రతిఏటా లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకోవడం ఆనవాయితీ. చేపల వేటలో వివిధ దశల్లో ఆగస్టు నుంచి మార్చి వరకు వల తయారీ జరుగుతుంది. కాళ్ల మండలంలో పల్లెపాలెం, మోడీ, ఇసుకలంక, గోగుతిప్ప, ఏలూరుపాడు గ్రామాలకు చెందిన 15 మంది మత్స్యకారులు చేపల వేట సాగించేందుకు లైసెన్స్ కోసం దరఖాస్తు చేసుకున్నారు.

టిడిపితోనే రాష్ట్రాభివృద్ధి

ప్రజాశక్తి - మొగల్తూరు

రాష్ట్రాభివృద్ధి టిడిపితోనే సాధ్యమని ఆ పార్టీ నరసాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి కొత్తూరు రామరాజు, నియోజకవర్గ నాయకులు కొవ్వలి యతిరాజరామ్మోహన నాయుడు అన్నారు. మండలంలోని కొత్తడి గ్రామంలో శనివారం ఆ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.

9న లోక్ అదాలత్

ప్రజాశక్తి - మొగల్తూరు

లోక్ అదాలత్‌లో రాజీ చేసుకుంటే ఇరు గ్రూపులకు ప్రయోజనం ఉంటుందని ఒకటో అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె.శ్రీనివాస్ అన్నారు. పేరుపాలెం నార్త్ పంచాయతీ కార్యాలయ ఆవరణలో శనివారం నిర్వహించిన లోక్ అదాలత్‌లో ఆయన మాట్లాడారు. వచ్చే నెల తొమ్మిదో తేదీన నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులందరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

మార్టేరులో 'రచ్చబండ'

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

సిఎం జగన్ రానున్న ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతో ఓట్లను తొలగిస్తూ రాజకీయ ఎత్తుగడలు వేస్తున్నాడని మాజీ మంత్రి పితాని సత్యనారాయణ అన్నారు. మార్టేరులో టిడిపి, జనసేన ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ మార్టేరులో మార్టేరు బస్టాండ్ కాంప్లెక్స్‌లు ప్రయివేట్‌వారికి అప్పగించడం వెనుక లోగుట్టు ఏమిటో అందరికీ తెలుసన్నారు.

నేరాలు - ఘోరాలు

చోరులు అరెస్టు

ప్రజాశక్తి - పాలకోడేరు

మండలంలో కొన్ని రోజుల నుంచి జరుగుతున్న వరుస దొంగతనాలకు పోలీసులు చెక్ పెట్టారు. ప్రత్యేకంగా ప్రణాళిక రూపొందించి దొంగలపై నిఘా పెట్టి పాలకోడేరు పోలీసులు దొంగలను పట్టుకున్నారు. ఎస్‌పి యు.రవిప్రకాష్ ఆదేశాల మేరకు భీమవరం డిఎస్‌పి శ్రీనాథ్ నేతృత్వంలో భీమవరం రూరల్ సిఐ సత్యకిషోర్ ఆధ్వర్యంలో పాలకోడేరు ఎస్ఐ ఎన్.శ్రీనివాస్ పోలీస్ సిబ్బంది పర్యవేక్షణలో దొంగతనాలపై ప్రత్యేక దృష్టి సారించి ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. పాలకోడేరు పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన విలేకర్ల సమావేశంలో సిఐ సత్యకిషోర్, ఎస్ఐ శ్రీనివాస్ దొంగలను, స్వాధీనం చేసుకున్న వస్తువులను ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సిఐ సత్యకిషోర్ మాట్లాడుతూ భీమవరం, పాలకోడేరు, గొల్లలకోడేరు, కొండేపూడి, కుముదవల్లి, గరగపర్రు, మొగోల్లు, వేంద్ర గ్రామాల్లో మోటార్‌సైకిల్, బ్యాటరీలు, డీజిల్ దొంగతనాలపై తమకు ఫిర్యాదులు అందాయన్నారు. గొల్లలకోడేరులో నారాయణ అనే వ్యక్తి మోటార్ సైకిల్‌ను, కుముదవల్లి రొయ్యలు, చేపల చెరువు వద్ద బ్యాటరీ పోయిందని, ఇంటి వద్ద పెట్టిన స్కూల్ బస్సులో రెండు బ్యాటరీలు, ట్రాక్టర్లో మూడు బ్యాటరీలు, గరగపర్రు వృద్ధాశ్రమం వద్ద డీజిల్, బ్యాటరీ, ఇన్వర్టర్, రొయ్యల చెరువు వద్ద జనరేటర్స్ చెందిన రెండు బ్యాటరీలు, పంచాయతీ వద్ద గ్రీన్ వెహికల్స్‌లో మూడు బ్యాటరీలు, మొగోల్లులో 20 లీటర్ల డీజిల్, ఆగి ఉన్న లారీల్లో డీజిల్ దొంగతనాలు జరిగినట్లు ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం సాయంత్రం ప్రత్యేక తనిఖీలు నిర్వహించామని, దీనిలో ఐదుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. బైక్ బ్యాటరీ దొంగలు భీమవరానికి చెందిన రాజేష్, రాము, మొగోల్లుకు చెందిన వర్మ, బాష, గరగపర్రుకు చెందిన ప్రసాద్‌ల నుంచి 20 లీటర్ల డీజిల్, 13 బ్యాటరీలు, మోటార్ సైకిల్‌ను స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. వీటి విలువ సుమారు రూ.1.98 లక్షలు ఉంటుందని తెలిపారు. ఇవన్నీ కోర్టుకు హాజరు పరుస్తామని తెలిపారు.

దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్టు

భీమవరం రూరల్ : నరసాపురం సబ్ డివిజన్ పరిధిలో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న వ్యక్తిని అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి 12.8 కాసుల బంగారం వెండి వస్తువులతో పాటు రూ.18,560 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్‌పి యు.రవిప్రకాష్ తెలిపారు. స్థానిక టౌన్ హాలులో శనివారం నిర్వహించిన విలేకర్ల సమావేశంలో ఎస్‌పి వివరాలు తెలిపారు. నరసాపురం డిఎస్‌పి కార్యాలయ పరిధిలోని పాలకొల్లు రూరల్ పోలీస్‌స్టేషన్, యలమంచిలి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఇటీవల రెండు చోట్ల దొంగతనాలు జరగడంతో వీలైనంత తొందరగా చోరీకి పాల్పడుతున్న వ్యక్తిని పట్టుకోవాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. దీంతో నరసాపురం ఇన్‌ఛార్జి డిఎస్‌పి డి.పైడేశ్వరావు ఆధ్వర్యంలో పాలకొల్లు రూరల్ సిఐ కె.సతీష్, పాలకొల్లు ఎస్ఐ శ్రీనివాస్, యలమంచిలి ఎస్ఐ జెఎన్‌వి.ప్రసాద్ రెండు బృందాలుగా ఏర్పడి ప్రత్యేక నిఘా పెట్టారు. యలమంచిలి మండలం అబ్బిరాజుపాలెం గ్రామానికి చెందిన తాళ్ల తులసిరావును అరెస్ట్ చేసి అతని వద్ద నుంచి రూ.6.50 లక్షల విలువైన సొత్తును రికార్డు చేశామన్నారు. ఈ చోరీ కేసులను ఛేదించిన పోలీస్‌సిబ్బందిని ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఇదే సమావేశంలో పలు సందర్భాల్లో చోరీకి గురైన సెల్‌ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
ఏలూరు జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99190
పశ్చిమగోదావరి జిల్లా సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 83339 88814

అభివృద్ధికి ప్రాధాన్యత : గోపీ

ప్రజాశక్తి - పాలకొల్లు

పాలకొల్లు మున్సిపాలిటీలో సంక్షేమంతో పాటు అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి గుడాల గోపీ చెప్పారు. పట్టణంలోని 11వ వార్డు రామయ్య హాలులో జి ప్లస్ కాలనీకి మధ్య నూతనంగా నిర్మిస్తున్న రోడ్డు పనులు ఆయన పరిశీలించారు. వారితో పాటు మాజీ డిఎస్ఎంఎస్ ఛైర్మన్ యడ్ల తాతాజీ, పెద్దపాటి పెద్దిరాజు, మద్ద చంద్రకళ, కోట రత్నరాజు, నల్లి జయరాజు, పైలా రాజశ్రీ, ఉండ్రాజవరపు రవి, గెద్దాడ హరి పాల్గొన్నారు.

నేడు, రేపు కార్తీక వనసమారాధన

ప్రజాశక్తి - ఆచంట (పెనుమంట్ర)

ఈ నెల 26, 27వ తేదీల్లో మార్టేరు హైస్కూల్ మైదానంలో యూత్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కార్తీక మాస వనసమారాధన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు యూత్ బాస్కెట్‌బాల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ సత్తి సుబ్బన్నరెడ్డి, సెక్రటరీ కర్రి కృష్ణారెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. యూత్ బాస్కెట్‌బాల్ క్రీడాకారులకు, పడాల ప్రహ్లాదరెడ్డి, వాకర్స్, మానవత, రోటరీ, పంచ గ్రామరెడ్డి అసోసియేషన్, గ్రంథాలయ కమిటీ, వాసవి క్లబ్ సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలని తెలిపారు. 26న ఆదివారం సాయంత్రం సూపర్ సీనియర్స్, జూనియర్స్ జట్ల మధ్య బాస్కెట్‌బాల్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. 27వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు కార్తీక సమారాధన పూజ పది గంటల నుంచి క్రీడా పోటీలను ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మహిళలపై హింసను అరికట్టాలి

ప్రజాశక్తి - గణపవరం

సమాజంలో సగ భాగంగా ఉన్న మహిళలపై జరుగుతున్న హింసను అరికట్టాల్సిన బాధ్యత ప్రతిఒక్కరిపై ఉందని గణపవరం డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ పి.నిర్మలకుమారి అన్నారు. అంతర్జాతీయ మహిళా హింస నిర్మూలన దినోత్సవం సందర్భంగా శనివారం కాలేజీలో మహిళలపై హింసను వ్యతిరేకించాలని, దాడులను హింస ప్రవృత్తిని తిప్పి కొడతామని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం నిర్మలకుమారి మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న హింసను వ్యతిరేకిస్తూ ప్రజలకు అర్థమయ్యే రీతిలో పోస్టర్‌ను తయారుచేస్తామన్నారు. అనం తరం మహిళల అక్రమ రవాణా ఆధారంగా ఉన్న బుట్ట బొమ్మ అనే సినిమాను ప్రదర్శించారు.

ముగిసిన ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

ఆలిండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్, న్యూఢిల్లీ ట్రైనింగ్, లెర్నింగ్ అకాడమీ వారి సహకారంతో తాడేపల్లిగూడెం శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాల ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీస్ ఫర్ సస్టైన్ బుల్ ఎన్విరాన్‌మెంట్ అంశంపై వారం రోజులుగా నిర్వహిస్తున్న ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం శనివారం ముగిసింది. ఫ్యాకల్టీ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన ఐఐటి (భువనేశ్వర్) ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస భాస్కరన్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో పెరిగి పోతున్న పర్యావరణ కాలుష్యం వల్ల మానవాళి ఎంత ఇబ్బంది పడుతున్నారో అందరికీ తెలిసిన విషయమేఅన్నారు. అయినప్పటికీ దానిని తగ్గించడానికి ఉన్న ఒకే ఒక మార్గం గ్రీన్ ఎనర్జీ టెక్నాలజీ మాత్రమేనన్నారు.

నాసా కాంటెస్ట్‌కు 'శ్రీ చైతన్య' విద్యార్థులు

ప్రజాశక్తి - తాడేపల్లిగూడెం

చిన తాడేపల్లి శ్రీచైతన్య పాఠశాలకు చెందిన 35 మంది విద్యార్థులు నాసా కాంటెస్టుకు ఎంపికైనట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. తొలుత నిట్ ప్రొఫెసర్ డాక్టర్ ఫణికృష్ణ విద్యార్థులకు అభినందనలు తెలిపి నాసాకు సంబంధించిన కిట్లు అందించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ డాక్టర్ ఫణికృష్ణ మాట్లాడుతూ విద్యా విజ్ఞానాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, దానికి అన్నివిధాలా ఆలోచన చేయడం అమలు చేయ డం, సాధించడం అనేది లక్ష్యంగా పెట్టుకోవాలని విద్యార్థులకు సూచిం చారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాసరి ప్రసాద్ మాట్లాడారు. నాసా కాంటెస్ట్ విజేతలను అభినందించారు. నాగార్జున సి బ్యాచ్ ఇన్‌ఛార్జి సత్యనారాయణ మాట్లాడారు.

వెల్‌నెస్ సెంటర్ పరిశీలన

ప్రజాశక్తి - కాళ్ల


హెల్త్ వెలెనెస్ సెంటర్‌ను పరిశీలిస్తున్న బృందం

మండలంలోని ప్రాతళ్లమెరకలో ఉన్న హెల్త్ వెల్‌నెస్ సెంటర్ (Hwc)ను శనివారం ఎన్‌హెచ్ఎస్ఆర్ ఎస్‌సి కేంద్ర బృందం డాక్టర్ బి.బిందు, డాక్టర్ రెహన్‌అహ్మద్ కురుషి సందర్శించారు. నూతనంగా నిర్మించిన విలేజ్ హెల్త్ క్లినిక్‌ను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో కాళ్ల వైద్యాధికారి ఎం.గులాబ్‌రాజ్‌కుమార్, గ్రామ సర్పంచి కంతేటి ఉషా శ్రీనివాసరాజు, గ్రామ కార్యదర్శి బస్వాని ఏసుబాబు, ఎంఎల్‌హెచ్‌పి బి.రజని, ఎఎన్ఎం పద్మ, ఆశావర్కర్లు బి.విజయమ్మ, పి.సునీత పాల్గొన్నారు.

పారిశుధ్య కార్మికుల సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి - ఆకివీడు

పారిశుధ్య కార్మికుల సేవలు అపూర్వమని, ప్రజల సంపూర్ణ ఆరోగ్యానికి వారు చేసే సేవలు ప్రత్యేకంగా గుర్తించదగినవని లయన్స్ అంతర్జాతీయ ప్రత్యేక ఆహ్వానితులు, జిల్లా మాజీ గవర్నర్ డాక్టర్ ఎంవి.సూర్యనారాయణరాజు అన్నారు. స్థానిక లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో లయన్స్ కమ్యూనిటీ హాలులో శనివారం రాత్రి నగర పంచాయతీ పారిశుధ్య కార్మికులు వందమందికి సుమారు రూ.లక్ష విలువైన యూనిఫామ్‌ను అందించారు.

హైకోర్టు జడ్జిని కలిసిన కలెక్టర్, ఎస్‌పి

ప్రజాశక్తి - భీమవరం

భీమవరం బిఎస్ఎన్ఎల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన తాత్కాలిక న్యాయస్థానాలను ప్రారంభించడానికి విచ్చేసిన హైకోర్టు జడ్జి జస్టిస్ బి.కృష్ణమోహన్‌ను కలెక్టర్ పి.ప్రశాంతి, ఎస్‌పి రవిప్రకాష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హైకోర్టు జడ్జి కృష్ణమోహన్‌కు స్వాగతం పలికారు.

దువ్వలో 'భేటీ బచావో-భేటీ పడావో'

ప్రజాశక్తి - తణుకు రూరల్

బాలికల ఉన్నతికి, ప్రభుత్వ ప్రోత్సాహకాల గురించి వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ వారు ప్రజల్లో అవగాహన కల్పించాలని వేల్పూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పర్యవేక్ష కులు ఎం.దుర్గాకుమారి సూచించారు. విద్యార్థులతో నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. శనివారం దువ్వ గ్రామంలోని సరస్వతి పాఠశాల లో భేటీ బచావో-భేటీ పడావో (ఆడ పిల్లను రక్షించుదాం-ఆడపిల్లను చదివించుదాం) కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా దుర్గాకుమారి మాట్లాడుతూ భేటీ బచావో-భేటీ పడావో కార్యక్రమం 2015 జనవరి 22న హర్యానా రాష్ట్రంలోని పానిపట్‌లో ప్రారంభమైందని తెలిపారు.

మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 1365/2021

బిట్వీన్:
M/s యమ్.యస్.రెడ్డి స్టీల్ కార్పొరేషన్
Rep. by its ప్రొప్రయిటర్ దేవి మోర్తా ... వాది
మరియు
M/s ఆపెక్స్ ఆగ్రో ఎక్విప్‌మెంట్స్, Rep. by its మేనేజింగ్ పార్టనర్ వేములపల్లి రవికుమార్ మరియు ఇతరులు 3.

1వ ప్రతివాది ఆపెక్స్ ఆగ్రో ఎక్విప్‌మెంట్స్, Rep. by its మేనేజింగ్ పార్టనర్ వేములపల్లి రవికుమార్, ప్లాట్ నెం.18 నుండి 22, ఏ.పి.ఐ.ఐ.సి. ఇండస్ట్రియల్ పార్క్, నూజివీడు, కృష్ణా జిల్లా.

పై నెంబరు గల దావాను ప్రతివాదులు 1 నుండి 4ల పై ఖాతా బాకీ తాలుకూ అమౌంట్ బాలెన్స్ మొత్తము వడ్డీతో సహ రూ.8,01,193/-లను ఖర్చులతో రాబట్టుకొనుటకు దాఖలు చేయగా అందుపై దావాలో 1వ ప్రతివాదికి సమన్లు నిమిత్తము ది.13-12-2023నకు వాయిదాగా వేసినారు. ఆరోజు ఉదయం 10.30ని.లకు 1వ ప్రతివాది స్వయముగా కాని అడ్వకేట్ ద్వారాగాని పైకోర్టులో హాజరై ఆక్షేపణలను తెలుపుకోవలెను లేని యెడల దావా కోర్టు వారిచే పరోక్షముగా తీర్మానించబడును.

వాయిదా: 13-12-2023
/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ///

ఆలూరి సుధాకరరావు
రాజబోయిన శ్రీహరిప్రసాద్
వాదితరపు న్యాయవాదులు
విజయవాడ

మహారాజశ్రీ 2వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
I.A. 122/2023
O.S. 397/2014

Between:
Satyavarapu Govinda Rajulu, S/o. Suryanarayana Murthy, Hindu, aged 55 years, Business, R/o. D.No. 6-169, Potti Sreeramulu Street, Kothapeta, Kothapeta Mandal.
...Petitioner/ 3rd Party
VS
1. Mortha John Arthus Paul @ M.J.Paul, S/o. Meerayya, Christian and Others
...Respondents/ Defendants

8. Mortha Hepsiba @ Vadalamma, W/o. late Moses @ Micheil, Christian, aged 55 years, R/o. D.No. 15--9-21, N.G.O. Colony, Tanuku.
9. Mortha Janeema, D/o. late Moses @ Micheil, Christian, aged 35 years, R/o. D.No. 15-9-21, N.G.O. Colony, Tanuku.
10. Mortha Kumar, S/o. late Moses @ Micheil, Christian, aged 30 years, R/o. Palangi Village, Vundrajavaram Mandal, W.G.Dt.,
...8, 9, 10 Respondents/ Defendants

పై నెంబరు గ్రంథంలో మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు సమన్లు/ నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున ది. 01-12-2023 సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని, లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంథంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు గ్రంథను మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

రాజమండ్రి — **వి.సత్యమూర్తి**
25-11-2023 — అడ్వకేట్, రాజమండ్రి

పాస్‌పోర్టు పోయినది

బలె గీత, భర్త: రవీంద్ర, డోర్ నెంబర్ 10-52ఎ, జగదాంబ సెంటర్, పత్తికోళ్లలంక గ్రామం, ఏలూరు రూరల్, ఏలూరు జిల్లా. నేను ది. 20-11-2023వ తేదీన ఏలూరు నుండి మా ఇంటికి వెళ్లుచుండగా చాటపర్రు సమీపంలో నా పాస్‌పోర్టు నెంబరు **K8549286** పోయినది. దొరికినచో తెలియజేయగలరు.

సెల్: 9346440446

పాస్‌పోర్టు పోయినది

పశ్చిమగోదావరి జిల్లా, తణుకు పట్టణమునకు చెందిన కాపా నాగరాజు, తండ్రి: సోమలింగం అను నేను తణుకు వేల్పూరు రోడ్డు వడలి వారి వీధి నుండి మా సొంత ఇంటికి సజ్జాపురంకి మారేటప్పుడు నా ఇండియన్ పాస్‌పోర్టు పడిపోయినది. పాస్‌పోర్టు నెం. **K-728556** ది. 25-04-2023వ తేదీన పడిపోయినది. దొరికిన వారు ఈక్రింది అడ్రస్‌కు తెలియజేయగలరు.

కాపా నాగరాజు
తండ్రి: సోమలింగం
అనూషా ఎంక్లేవ్, H/o. 35-39-1/33,
సజ్జాపురం, తణుకు, ప॥గో॥జిల్లా
సెల్: 94404 67844

In the Court of the IInd Additional District & Sessions Judge (MACT) Amalapuram, East Godavari Dsitrict
M.V.O.P. No. 70/2023

Between:
Kona Rubenu and Others *...Petitioners*
AND
Mallula Surya Sai and Others *...Respondents*

Notice to Respondent:
R-2: Mallula Venkateswara Rao, S/o. Subbarao, D.No. 4-76/2, Near Church, Narasimharajapur Agrahara, Undi Mandal, W.G.Dt., Pin: 534199 (Owner of Polo Car bearing Regd. No. AP 39 NB 0070)

In the above M.V.O.P. No. 70/2023 the 2nd Respondent hearing date stand posted to **01-12-2023 at 10.30 AM** before the 2nd Additional District and Sessions Judge, Amalapuram, E.G.Dt., Hence take notice that if you fail to appear before the said court on that day, the matter will be decided ex party in your absence.

Hearing Date: 01-12-2023

N.RAJASEKHAR, Advocate
Amalapuram — Amalapuram
Dt: 23-11-2023 — Cell: 9849193665

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.No 552/2023 in OS No.260/2017

Between:
మాదాసు మధుసూధన్ రావు ...వాది
And
ఏనుగు కృష్ణవేణి & another ...ప్రతివాది
To : **2వ రెస్పాండెంట్ :**
ఏనుగు శివసాయికృష్ణ, S/o. దుర్గానాగేశ్వరరావు, R/o. D.No. 3-113, మాడేపల్లి గ్రామం, మద్దిరావమ్మ దేవాలయం దగ్గర, ఏలూరు.

పై నెంబరు I.A.No 552/2023 in OS No.260/2017 లో 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొననందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 8-12-2023 అయి ఉన్నది. సదరు తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-12-2023

ఇట్లు
O.S.A.Siva Kumar,
Advocate,
Machilipatnam.

మహారాజశ్రీ కృష్ణాజిల్లా మచిలీపట్నం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు
I.A.No 551/2023 in OS No.260/2017

Between:
మాదాసు మధుసూధన్ రావు ...వాది
And
ఏనుగు కృష్ణవేణి & another ...ప్రతివాది
To : **2వ రెస్పాండెంట్ :**
ఏనుగు శివసాయికృష్ణ, S/o. దుర్గానాగేశ్వరరావు, R/o. D.No. 3-113, మాడేపల్లి గ్రామం, మద్దిరావమ్మ దేవాలయం దగ్గర, ఏలూరు.

పై నెంబరు I.A.No 551/2023 in OS No.260/2017 లో 2వ రెస్పాండెంట్/ప్రతివాది అయిన మీకు శ్రీకోర్టు వారు ఎన్ని పర్యాయములు నోటీసులు పంపినను తీసుకొననందున పేపర్ ద్వారా నోటీసు ఉత్తర్వులు ఇచ్చియున్నారు. వాయిదా ది. 8-12-2023 అయి ఉన్నది. సదరు తేదిన ఉదయం గం॥ 10-30 ని॥లకు స్వయంగా గాని, న్యాయవాది గారి ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకోనవలెను. లేని యెడల మీకు పరోక్షమున విచారించి తీర్మానించబడునని ఇందు మూలముగా తెలియచేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:08-12-2023

ఇట్లు
O.S.A.Siva Kumar,
Advocate,
Machilipatnam.

IN THE COURT OF THE MOTOR ACCIDENTS CLAIMS TRIBUNAL (PRL. DISTRICT JUDGE) AT KOTHAGUDEM
I.A.No /2023 in MATOP No.84/2023

Between:
Banoth Venkataiah
...Petitioner/Claim Petitioner
And
Chettumala Manikya Rao and others
...Respondents/Respondents

NOTICE

To
1)Chettumala Manikya Rao, S/o Devasahayam, age 26 years, Driver of Lorry No.AP-16/TJ-2479, R/o.Malleswaram of Chintalapudi Mandal, Eluru District, **Respondent No.1**
2)Siva Koteswar Rao Garnepudi, S/o.Jagan Mohan Rao, age adult, Occ: Owner of Lorry No.AP-16/TJ-2479, R/o H.No.11-44, Ramachandrapuram Village, Yekonduru Mandal, NTR District.
Respondent No.2

Please take the notice that the above case is posted for your appearance on 28-12-2023 at about 10-30 AM. As such, both of you should appear in person of through an advocate, if fails is appear before th Hon'ble Court the matter will be decided ex-parte.

By order of the Court
Date:21-11-2023
Kothagudem

Immadi Ravi,
Advocate for Petitioner,
Kothagudem.

పాలకొల్లులో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'

పాలకొల్లు :పాలకొల్లు నియోజకవర్గ 14 బూత్‌ల్లో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం పూర్తి చేసిన సందర్భంగా బూత్ కమిటీల కన్వీనర్లను ఎంఎల్‌ఎ నిమ్మల రామానాయుడు అభినందించి సత్కరించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ టిడిపి అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్‌కల్యాణ్ పిలుపుతో భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో పార్టీ నేతలు విజయవంతం చేస్తున్నందుకు అభినందనలు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గ 190 బూత్‌ల్లో మొత్తంగా 68 వేల ఇళ్లు ఉండగా 30 వేలకు పైగా బాండ్లు పంపిణీ జరిగిందన్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి రాగానే ప్రతి ఇంట్లో లబ్ధి చేకూరే పథకాలను వివరించి నమోదు చేయడంతో పాటు బాండ్ రూపంలో అందిస్తున్నామన్నారు.

CHANGE OF NAME

I, **INTI SANTHA KUMARI** W/o. Inti Kutumba Rao, D.No. 8-6-21/1, Ward No. 13, Kummari Peta, Narasapuram, W.G.Dt. A.P. I have changed my name from **SANTHA KUMARI INTI KUTUMBA RAO,** (Old name) to **INTI SANTHA KUMARI** (New name) hence after all my documents and correspondence will be countinue with my new name **INTI SANTHA KUMARI** W/o. Inti Kutumba Rao,

---

వేలం ప్రకటన
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి, ఏలూరు వారి కోర్టులో
E.P. 6/17 in O.S. 474/2012

బిట్వీన్:
మానేపల్లి ఉమామహేశ్వర బోసుబాబు (డైడ్) వగైరా **-డిక్రీ హోల్డర్లు**
మరియు
మద్దాలి శ్రీనివాసరావు **-జడ్జిమెంటు డెటార్**

ఈక్రింద తెలియపరచిన షెడ్యూలు దాఖలా ఆస్తిని పై కోర్టు వారి ఎదుట ది. 15-12-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు వేలం వేయబడును. కావున ఆసక్తి కలవారు పై కోర్టు వారి **ఎదుట ది. 15-12-2023వ తేదీ ఉదయం 10.30 గంటలకు** జరిగే వేలంలో పాల్గొనవచ్చును.

షెడ్యూలు: ప॥గో॥జిల్లా, ప్రస్తుతం ఏలూరు జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రీ, ఏలూరు మండలం, కాట్లంపూడి గ్రామంలోని ఆర్.ఎస్. నెం. 108/2లో గల య. 0-39 సెంట్లు భూమికి హద్దులు.
తూర్పు, దక్షిణం: వాడపల్లి నరసింహారావు
పడమర: అరిటాకుల సత్యనారాయణ గారి భూమి.
ఉత్తరం: సీతారామయ్య గారి భూమి.
DHR Value: Rs. 13,24,205/-
Ameena Value: Rs. 4,00,000/-

బి.గౌరీ శంకర్, అడ్వకేటు
ఏలూరు, సెల్: 7416236226

దస్తావేజు పోయినది

నా క్లయింట్ ప్రస్తుత పశ్చిమగోదావరి జిల్లా, తాడేపల్లిగూడెం, బ్యాంకు కాలనీ కాపురస్తులు మొగిలి రాజేంద్రప్రసాద్ గారి భార్య కారె డోరతి నాకు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికి తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ ప్రస్తుతం ఏలూరు జిల్లా, పూర్వం పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు సబ్ రిజిస్ట్రారు ఆఫీసు నందు దస్తావేజు నెం. 4694/2020, తేది. 23-07-2020 సం॥రం రు గల పై నెంబరు గల దస్తావేజును పొందియున్నారు. సదరు పై నెంబరు గల దస్తావేజును నా క్లయింట్ దివి. 14-11-2023 సం॥రం తేదీన తాడేపల్లిగూడెం స్టేషన్ రోడ్‌లో జిరాక్స్ సెంటరు వద్ద జిరాక్స్ తీయించు నిమిత్తం మా క్లయింట్ యింటి వద్ద నుండి వెళ్ళుచుండగా దారి మార్గములో నా క్లయింట్ మొగిలి రాజేంద్రప్రసాద్ గారి భార్య కారె డోరతి గార్కి చెందిన దస్తావేజు నెం. 4694/2020, తేది. 23-7-2020 గల ఒరిజినల్ దస్తావేజు కాపీ పడిపోయినది. సదరు పైన చెప్పబడిన దస్తావేజు ఎవరికైనను దొరికినచో సహాయము చేయమని కోరి ప్రార్థించుచున్నాను.

పార్టీ చిరునామా:
కారె డోరతి, W/o. మొగిలి రాజేంద్రప్రసాద్
బ్యాంకు కాలనీ, తాడేపల్లిగూడెం - 534101
సెల్: 9440317839

అడ్వకేట్ చిరునామా:
దేవదాసు రామావతారము
అడ్వకేట్ మరియు నోటరీ
తాడేపల్లిగూడెం - 534101
సెల్: 9440714445

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 156/2013

Between:
వాదులు: నల్లమిల్లి యుగంధర వీరరాఘవరెడ్డి (died) వగైరా
ప్రతివాదులు: నల్లమిల్లి ధనలక్ష్మి (died) వగైరా
To:
12వ ప్రతివాది: నల్లమిల్లి పావని, D/o. చక్రవర్తుల రాజగోపాలరెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
13వ ప్రతివాది: మేడపాటి శైలజ, W/o. భరత్ కుమార్ రెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.

పై దావాలో లేటు నల్లమిల్లి చక్రవర్తుల రాజగోపాలరెడ్డి గారు చనిపోయినందున వారి వారసులుగా మీ ఇద్దరినీ దావాలో ప్రతివాదులుగా చేర్చినారు. కానీ మీరు దావాలో సమనులు అందుకొనననందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 07-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి హాజరై మీ వాదన తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడును.

K.V.N.KAMA SASTRI
K.RAVINDRA
24-11-2023 — Advocates, Tanuku

మహారాజశ్రీ తణుకు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. 161/2013

Between:
వాదులు: నల్లమిల్లి యుగంధర వీరరాఘవరెడ్డి (died) వగైరా
ప్రతివాదులు: నల్లమిల్లి ధనలక్ష్మి (died) వగైరా
To:
14వ ప్రతివాది: నల్లమిల్లి పావని, D/o. చక్రవర్తుల రాజగోపాలరెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.
15వ ప్రతివాది: మేడపాటి శైలజ, W/o. భరత్ కుమార్ రెడ్డి, డోర్ నెం. 2-31, జుత్తిగ, పెనుమంట్ర మండలం.

పై దావాలో లేటు నల్లమిల్లి చక్రవర్తుల రాజగోపాలరెడ్డి గారు చనిపోయినందున వారి వారసులుగా మీ ఇద్దరినీ దావాలో ప్రతివాదులుగా చేర్చినారు. కానీ మీరు దావాలో సమనులు అందుకొనననందున శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ఈ ప్రకటన ఇవ్వడమైనది. కావున మీరు పై కోర్టు వారి ఎదుట **ది. 07-12-2023వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** నుండి హాజరై మీ వాదన తెలుపుకొనవలెను. లేని యెడల మీ పరోక్షమునందు దావా తీర్మానించబడును.

K.V.N.KAMA SASTRI
K.RAVINDRA
24-11-2023 — Advocates, Tanuku

In the Court of the Hon'ble Addl. Senior Civil Judge, Eluru
E.P. No. 148/2015 in O.S. No. 140/2010

Between:
Chalasani Sridhar ***...DHR***
AND
Mula China Nagireddy ***...JDR***

పై నంబరు పిటీషన్‌లో JDR అయిన Sri Mula Chinna Nagireddy, S/o. Kondareddy, R/o. D.No. 1-48, Balaji Nagar, Eluru, W.G.Dist., అను వారికి నోటీసులు అమలు కొరకు **ది. 30-11-2023 వాయిదా అయివున్నది.** సదరు వాయిదా రోజు శ్రీ పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, ప్లీడరు గారి ద్వారా గాని వచ్చి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేని ఎడల వారి పరోక్షమందు సంగతులు తీర్మానించెదరు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

ఏలూరు — **E.SRINIVASA BABU**
ది.18-11-2023 — Advocate, Eluru
Ph: 08812-239498

మహారాజశ్రీ 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 575/22

మధ్య:
పి.సత్యనారాయణ **-వాది**
మరియు
The State rep. by its Collctor, W.G.Dist., భీమవరం మరియు 4 అదర్స్ **-ప్రతివాదులు**

ప్రకటన

పై నెంబరు గ్రంధములో 4వ ప్రతివాది అయిన Roads & Buildings Office, Near Fly Over, Sajjapuram, తణుకు వారికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికిన్ని అమలు జరుగనందున శ్రీ కోర్టు వారు Substituted Service by Paper Publication ఉత్తర్వులు వేసియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 21-12-2023వ తేదీకి వాయిదా అయివున్నది.** కావున సదరు తేదీన మీరు స్వయముగా గాని, లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గం॥ ని॥లకు** సదరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రంధము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
25-11-2023 — సెల్: 9848199440

మహారాజశ్రీ తణుకు 1st అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో, తణుకు
O.S. 162/2019

మధ్య:
M/s. Syndicate Bank, Tanuku, Now Canara Bank, rep. by its Manager **-వాది**
మరియు
1. కడిమి బెనర్జీకుమార్, S/o. గణేశ్వరరావు, డో.నెం. 5-19, Near Bus Stand, పైడిపర్రు, తణుకు.
2. కడిమి రాజేష్, S/o. గణేశ్వరరావు, లెక్చరర్, S.C.I.M. Govt. డిగ్రీ కాలేజ్, తణుకు.
3. గుంటకవి శ్రీనివాసరావు, S/o. రామయ్య, డో.నెం. 18-7-32, ఖుద్దాస్ నగర్, విజయవాడ. **-ప్రతివాదులు**

ప్రకటన

పై నెంబరు గ్రంధములో అయిన మీ ముగ్గురికి శ్రీ కోర్టు వారు ఎన్నిసార్లు సమన్లు పంపించినప్పటికిన్నీ అమలు జరగనందున శ్రీ కోర్టు వారు Substituted Service by Paper Publication ఉత్తర్వులు వేసియున్నారు. పై నెంబరు గ్రంధము **ది. 26-12-2023వ తేదీకి వాయిదా అయి వున్నది.** కావున సదరు తేదీన మీరు స్వయముగా గాని, లేక మీ ప్లీడరు గారి ద్వారా గాని **ఉదయం 10.30 గం॥ ని॥లకు** సదరు శ్రీ కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి మీ యొక్క ఆక్షేపణలు తెలుపుకోవలెను. లేనిచో సదరు గ్రంధము మీ యొక్క పరోక్షములో తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

ఓ.ఎన్.కృష్ణ, అడ్వకేట్
తణుకు — మందరపువారి వీధి, తణుకు
25-11-2023 — సెల్: 9848199440

BEFORE THE CHIT ARBITRATOR/ DEPUTY REGISTRAR OF CHITS AT :: KHAMMAM
DISPUTE NO. 266 OF 2021

M/s.Kapil Chits (Kosta) Private Limited, H.No. 2-1-101, 1st Floor, Masjid Center, Ashok Nagar, Main Road, Manuguru, Bhadradri Kothagudem District, Represented by its Branch Manager Cum Foreman,
...DISPUTANT
VERSUS
Mr. Bandam Bapi Raju, & 4 Others
To
Opponent No.1. Mr. Bandam Bapi Raju, S/o. Suranna Dora, Age: 33 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.H.No.3-6, Jagaramoalli Rampachodavaram, Jagarampalle, Seethampalle Mandal, East Godavari District.533288
Opponent No.2. Madivi Veera Venkata Posi Babu, S/o. Ganga Raju, Age: 32 years, Occ: 15th Batalian Head Constable, Manuguru, R/o.H.No.3-3, Mattemgudem, Mattagudem Town & Mandal, Weast Godavari District.534448
Opponent No.3. Erpa Sambaiah, S/o. Narsaiah, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manguru, R/o.Bathulapalle Village & Post, Warangal District.506135
Opponent No.5. Chedala Ganapathi Reddy, S/o. Chinna Rami Reddy, Age: 32 years, Occ: 15th Batalian Police Constable, Manugur, R/o.H.No.6-60, Nelakanta Purushotham, East Godavari District.533288
...OPPONENTS

Whereas the disputant file the above Arbitration/ Dispute for the recovery of the money of Rs. 35,656=00 against you and others and where as the above Arbitration/ Dispute is posted to 19.12.2023 for your appearance. Take Notice that in default of your appearance in person before the Deputy Registrar of Chits/Arbitrator, Khammam on the above said date at 11:30 AM the matter will be determined setting you exparte.

Chit Arbitrator,
Deputy Registrar of Chits,
Khammam.